కథానిక

అన్నార్తుడు

అప్పుడే తెల్లవారింది. తెల్లటి మంచుతెరలు ప్రకృతి నంతా తమ కబంధహస్తాలతో కబళిస్తున్నవి. బాల భానుని లేత మేలిమిరంగు కిరణాలు తెరలు తొలగించి లోకానికి వెలుగు నివ్వాలని ఆరాటపడుతున్నవి. వీధులన్నీ మంచుతో తడిసిఉన్నాయి. పేవ్‌మెంట్ మీద అక్కడక్కడ ఇంకా నిద్ర పోతున్న నిరాశ్రయులంతా చలిచే ఇంకా మునగతీసికొని పండుకొంటున్నారు అయినా బజారంతా నిత్య కార్యక్రమాలు కొనసాగించుటకు నేవారి సందడితో కోలాహలంగా ఉంది. కూరగాయల తట్టలవారి అరుపులతోను, పాలఅమ్మి కేకలతోను బజారు మారు మ్రోగిపోతున్నది. కాఫీ హోటళ్ళు లాడ్జీకర్లగుండా చెవులు బద్దలయే టట్టు పెద్దపెట్టున సినిమా పాటలు మోగిపోతున్నాయి. ఇదంతా ఒక ఎత్తుగాను, కార్లు, లారీల రణగొణధ్వనులు ఇంకొక ఎత్తుగాను దిక్కులు పిక్కటిల్లుతున్నాయి. ఏదో మునిగిపోయినట్లు ఫ్యాక్టరీల పైరన్లు గీపెడుతున్నాయి. చాలీచాలని జీతాలతో, నిండీనిండని కడుపులతో, బ్రతుకు భారము మోయలేని కూలీలు చేతులు కాళ్ళీడ్చుకుంటూ, ఫ్యాక్టరీల వైపు జట్టులు జట్టులుగా బయలుదేరిపోతూ ఉన్నారు.

ఇలా ఎన్ని పనులలో వాళ్ళు ఈ జానెడు పొట్టకోసం ప్రాకులాడుతూ ఉన్నా పేవ్‌మెంట్ మీద చెట్టుక్రింద పండుకున్న రామన్న మాత్రం తన కిదేమీ పట్టనట్లూ నిశ్చలంగా పడుకొని యున్నాడు. మురికిబట్టే అట్టలుకట్టిన బట్టలంతా మంచుతో తడిసి ముద్దలా ఉన్నాయి. ఇంతలోఒకతనువచ్చి "అరే రామన్నా! రామన్నా!" అని పిలుస్తున్నాడు. ఎంతపిలిచినా రామన్నలో చలనమున్నట్టు కనపడలేదు. అటూ ఇటూ కదలించి చూచాడు. శరీరమంతా కట్టెలా బిగిసి చేతికి చల్లగా తగిలింది. ఉలిక్కిపడి మీదకు కంగిమాచాడు. గుడ్లు తేలవేసి, నోరు తెరచి వికృతంగా నిర్జీవమైన ముఖం తాకింది. ఆ వాసనకే కొంచెం శక్తి వచ్చినట్టయి, ఆహోటలు వైపుకెళ్లాడు హోటళ్ళనుంచి వచ్చేవారినిధర్మమడిగే ఇద్దరు బిచ్చగాళ్ళు అతనికంటబడ్డారు. తానుకూడ అలా బిచ్చమెత్తుకోందామనుకొని హోటలు ద్వారానుపోయి నిలబడ్డాడు "బాబూ! పైసా" అని చేయిజాపాడు. 'ఛీ! పో!' అని కొందరు కసిరికొట్టారు. మరికొందరు ఒక్కొక్కపైసావిసిరి పారేశారు. అవీ ఇవీ పోగుచేసుకుంటే పొట్టకింత దొరికింది. ఇకఆపనే మొదలుపెట్టాడు. అందులో కూడా కొన్నిరోజులు ఏమీ దొరికేవి కాదు. ఏమైతేనేం! తానుబిచ్చగాడైశరీరాన్ని నిలబెట్టుకున్నాడు. కాని బ్రతుకు ఇంత హీనస్థితికి వచ్చినందుకు కుళ్ళికుళ్ళి ఏడ్చాడు. ఆత్మహత్య చేసికొని ఈ ప్రపంచమండి దూరమవుదామనుకున్నాడు. కాని ప్రాణంమీద వున్న తీపి అతన్ని ఆ పని చేయనివ్వలేదు. మొండిధైర్యం తెచ్చుకున్నాడు. జీవితపు బాటమీద. ఇంకాప్రయాణం చేయటానికే సంకల్పించాడు. కాని బాటంతా ముళ్ళతో నిండి అడుగు కదపటానికి కూడా వీలు కావటంలేదు.

కిట్టుకోడానికి బట్టలేదు. తినడానికి తిండి లేదు. చిరిగి చీలికలయిన బట్టలతో మానాన్ని కప్పుకుంటూ పస్తుతోనే కాలం వెళ్ళ మారుస్తున్నాడు! ప్రపంచమంటే అతనికి రోతపుట్టింది. "జీవుడికి అందరూ కన్నబిడ్డలంటారే! తనబిడ్డలైనవాళ్ళలో ఇంత తారతమ్యం కల్పించి ఏ తండ్రిఅయినా చూస్తూ ఊరుకుంటాడా" అనుకున్నాడు.

ప్రపంచం దృష్టిలో రామారావు 'రామన్న' అయ్యాడు. చిన్నప్పుడు పెట్టిన పేరుతోకూడా పిలవటానికి ఇష్టపడటంలేదు ఈనాడు ప్రపంచం తనకు డబ్బుంటే ఈలోకం ఎంత గౌరవంగా చూసేదో ఊహించుకున్నాడు. డబ్బు సంపాదించే మార్గంకోసం అన్వేషించాడు. కాని మార్గమేది? న్యాయమార్గాన సంపాదించటం దుస్తరమనుకొంటూ అలా నడచిపోతున్నాడు. దారేపోయేవాడు గుడ్డివిప్పగానే గిన్నెలో పడి పైసలు తళుక్కుమని అతనికంటికి కనిపించాయి. ఆ వేతన దగ్గరుంటే ఈ పూట టీనీళ్ళతో కడుపు నింపుకో వచ్చు గదా అనుకున్నాడు. అంతే ధైర్యం పుంజుకున్నాడు. పదిపైసలతో సహా గిన్నెకూడ వాడి చేతుల్లో నుంచి లాక్కున్నాడు. కాలి కొద్దీపరుగెత్తాడు. మొదటనుంచి ఎవరో కేకలువేస్తున్నారు. కాని ఆవేళ అతని చెవులకు వినిపించటం లేదు. ఇంతకంటే లాభసాటిది కేమీ అతనికనిపించలేదు. మొల్లగా అమాయకుల జేబులకు, ధనవంతుల జేబులకు కత్తెర పెట్టసాగాడు. ఎంతో మంది డబ్బు పోయిన వాళ్ళు ఏడ్వడం విన్నాడు. కాని ఇప్పుడతని గుండె రాయుకన్న కఠినమయింది. తనంటే జాలి తల్చని ప్రపంచాన్ని చూచి తను మాత్రం ఎందుకు జాలి తలవాలనుకున్నాడు. ఈ ప్రపంచాన్ని లెక్కచేయ కూడదని నిశ్చయించుకున్నాడు. అలా ఐతేనే బ్రతుక గలమని ఆశపడ్డాడు. కాని ఆకలి దప్పులతో అస్వస్థుడైన అతని ఒంటిమీద కొన్నాళ్ళకి దద్దుర్లులేచి క్రమేపీ పెద్దపెద్ద పుళ్ళుగా తయారయ్యాయి. చీముపట్టి ఒళ్ళంతాదుర్వాసన మొదలు పెట్టింది. తన శరీరం తనకే అసహ్యం వేస్తోంది. దొంగతనంచేసి సంపాదించిన డబ్బుతో డాక్టరు దగ్గరికి వెళ్ళాడు. ఆ డబ్బు కాస్తా అయిపోగానే డాక్టరు "వైద్యం చేయను; పొమ్మ"న్నాడు. జబ్బు నయంకాక పోగా ఇంకా ఎక్కువైతోంది. చివరికి కుష్ఠు రోగమని తేలింది. ప్రతివాళ్ళూ అతన్నిచూచి అసహ్యించుకుంటున్నారు. అతనికి ధర్మంచేయబోతే ఆజబ్బు తమకెక్కడ అంటుకుంటుందోనని ఎవరూ పైసా కూడ ఇవ్వడంలేదు. తన స్థితిని తాను పూర్తిగా అర్థం చేసుకొన్నాడు. కూర్చునే ఓపికకూడాలేదు. దాహంతో నాలుక పిడచకట్టుకుపోతోంది. నోరు మెదిలి పోయాడు. మెల్లగా పాకుతూ పాకుతూ ఒక చెట్టు క్రిందకి చేరాడు. ఒళ్ళంతా చికిట్లు కమ్ముకున్నాయి. మాట్లాడటానికి నోరుతెరిచి రాదుకూడాలేదు. చెవులు బధిరమైపోయాయి. తలమొల్లగా పక్కకి వాలిపోయింది. ఈ అనంత విశ్వంలో ఆతని ప్రాణవాయువు కలిసిపోయింది.

ఒక చిన్న కుడీగాలి ఆ కళేబరం మీదుగా గిర్రున తిరుగుతూ పోయింది.

ఉడకని పప్పులు

చిత్రపటాల మీదు విచిత్ర వర్తులుండ
చిన్న రైతే మీకు చిక్కెనయ్య?
కన్ను మిన్నెరుగని కంట్రాక్టరుండ
మీ లెక్కలోనికి వచ్చెనా ఎక్కరైతు?
భరణాల, భోగాల ప్రభువులంగారో కల్ల
అగుపించెనా మీకు అన్నదాత?
అక్షరమాన్న "శోభ"ల నలరి ఎందరో పుండ
చేతి కందెన మీకు పేద్యగాదు?
పొట్టగోసిన మీ కనులు మోదుపురాదు
పర్యటింపుటకు లేదు పరిపాటుపడు
ప్రజల సొమ్ములు ప్రజంగెడు ప్రముఖులార!
పప్పు లుడకవు మీరిటు తప్పుపడుచు...

—కోడాలి ఉపేంద్రమహాప్రభరావు.

సోవియట్ దేశంలో భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గ పర్యటన

భారతీయ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం సోవియట్, మాస్కోవిధులలో దాదాపు రెండు రోజులు గడిపింది. మలేషియా ప్రజలు యుద్ధానంతర కాలములో సాధించిన విజయాలు, బ్రహ్మాండమైన స్థాయిలో కొనసాగుతున్న నిర్మాణాలు, ఎక్కడికి వెళ్ళినా తమకు లభించిన ఆదరణ భారతి పార్లమెంటు సభ్యులను బాగా ఆకర్షించాయి.

పూర్వం బిదేశీపాలనలో ఉండి నప్పుడు భారతదేశం రీ విధంగా ఉంటూవచ్చిందో ఆ స్థితిలో ఉంటూ, యుద్ధంవల్ల విధ్వంసమైపోయిన మాస్కో నగరం కొద్దికాలంలో మాల్దేవియా ప్రజలు పాడిపంటలు సమృద్ధిగా వున్న దేశంగా మార్చినందుకు భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గ సభ్యులు సహకారంగానే హర్షించారు. మాల్దేవియా రిపబ్లిక్ సుప్రీం సోవియట్ యిచ్చిన ఒక విందులో మాట్లాడుతూ ప్రతినిధివర్గ నాయకుడు సర్దార్ హుకుంసింగ్ "గత 18 సంవత్సరాల్లో మీరు విస్మయకరమైన విజయాలను సాధించారు" అన్నారు. ఆర్థిక, సాంస్కృతిక రంగాలను అభివృద్ధి చేయటానికి ప్రతిబంధకాలు కొనసాగుతున్న బ్రహ్మాండమైన నిర్మాణకార్యక్రమాలు, పెద్దయెత్తున పాఠశాలలు మొదలైనవి నిర్మింపబడుతూవుండటం, వ్యవసాయ క్షేత్రాలు సమృద్ధికరంగా పంటలను పండిస్తూ వుండటం, ఫ్యాక్టరీలు ప్రజలకోసం కొల్లలుగా వస్తువులను ఉత్పత్తిచేస్తూ వుండటం - ఇవన్నీ మమ్మల్ని దిగ్భ్రాంతులు చేశాయి. మేము ఊహించిన దానికంటే బ్రహ్మాండమైన విజయాలను మాల్దేవియా సాధించింది. ఇందుకు మిమ్మల్ని అభినందిస్తూ, మీరు పెట్టుకొన్న ఘనమైనలక్ష్యాలలో యింకా విజయాలు చేయాలని నేను కోరుతున్నాను."

మాల్దేవియా ఆర్థిక రంగంలో సాధించిన విజయాలు కేవలం ఆసక్తికరమే గాక, దాని అనుభవాలు భారతదేశాభివృద్ధిలో బాగా ఉపయోగపడుతాయనికూడా భారతీయపార్లమెంటరీ ప్రతినిధివర్గ సభ్యులు అభిప్రాయపడ్డారు. "వ్యవసాయ రంగంలో సహకార పద్ధతిని పెద్దయెత్తున అమలు పర్చినప్పుడు మాకు సోవియట్ అనుభవాలు అత్యంతంగా ఉపయోగపడతాయని ప్రతినిధివర్గ సభ్యుడు బి. కె. పి. సింగ్ అన్నారు. "ప్రభుత్వరంగంలోని మా పరిశ్రమలకు మాల్దేవియాలోని మొత్తం సోవియట్ దేశంలోని పరిశ్రమల వ్యవస్థీకరణ మంచిదర్శనంగా ఉంటుంది."

రిపబ్లిక్ ప్రజల జీవన ప్రమాణాల విషయంలో భారతీయ అతిథులు చాలా ఆసక్తిని చూపారు. ఈ విషయంగురించి ప్రతినిధివర్గ సభ్యుడు హజారికా మాట్లాడుతూ "దుకాణాల్లో అనేక రకాల ఉత్తమ తరగతికి చెందిన వస్తువులు చవక ధరలకు అమ్మబడుతూ ఉండటం తానుచూచా"నని అన్నారు. మాలేవియా రిపబ్లిక్ ప్రజలు జీవన ప్రమాణాలు చాలా ఉన్నతంగా ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు.

భారతీయ పార్లమెంటరీ ప్రతినిధి వర్గ సభ్యులు యెక్కడికి వెళ్లినా మాల్దేవియా ప్రజలు వారిని ఆప్యాయంగా చూచారు. భారత ప్రజలకుట్టి మాల్దేవియా ప్రజలకు యెలాంటి ప్రేమభావం ఉన్నదో భారతీయ అతిథులు తెలుసుకొన్నారు. భారతీయ అతిథులు యెక్కడికి వెళ్లినా ప్రజలు హర్షధ్వానాలు చేశారు. ప్రజలు చూపిన ఆదరాభిమానాల గురించి భారత ప్రజలకు తెలియ జేస్తామని భారతీయ అతిథులన్నారు.

"మా ప్రజలకు వారి సోదరులు యిక్కడ నివసిస్తున్నారని తెలియజేస్తాము" అన్నారు సర్దార్ హుకుమ్ సింగ్ (నాతియస్థ్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర రైతుల సభలో ఉపన్యసిస్తూ.

కిషినేవ్‌నుండి మాస్కోకు వచ్చిన తర్వాత భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం మాస్కోవిశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. 28,000 మంది విద్యార్థులు, అందులో 82 దేశాలకు చెందిన 2,000 మంది విదేశీ విద్యార్థులు ఉన్న సోవియట్ దేశం అంతర్జాతీయ పెద్దదైన విద్యా సంస్థ కార్యకలాపాలగురించి అతిథులకు విశ్వవిద్యాలయ ప్రొరెక్టర్ తెలుపజేశారు. ప్రొరెక్టరుతో మాట్లాడిన అనంతరం అతిథులు భూగర్భశాస్త్రమ్యూజియంను, గంథాలయాన్ని, విద్యార్థుల గదులను సందర్శించారు. "విద్యార్థ్యయనానికి, విశ్వవిద్యాలయ విద్యార్థులకు మంచి అవకాశాలు ఉన్నాయి. మీదేశంలోని విద్యాబోధనవిషయంలో ఇంతశ్రద్ధచూపబడటం చాలామంచి విషయం" అన్నారు ప్రతినిధివర్గ సభ్యులో ఒకరైన బి. ఆలీ మిర్జా, నోవోస్టీ వార్తా సంస్థ విలేఖరులతో మాట్లాడుతూ.

ప్రతినిధివర్గం విశ్వవిద్యాలయం నుంచి గోర్కీ లెనిన్ హిల్స్‌కి యీ విశ్వాసం. వ్లాదిమీర్ ఇల్యిచ్ లెనిన్ తన జీవితపు చివరిరోజులను ఇక్కడే గడిపారు. లెనిన్, ఆయన కుటుంబ సభ్యులు నివసించిన గదులను అతిథులు చూశారు. "మానవజాతి సౌభ్యానికి లెనిన్ ఒక చిహ్నంగా తయారవుతున్నారు." అని భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గ కార్యదర్శి శ్రీ కాల్ అన్నారు.

లెనిన్‌గ్రాడ్‌కు వెళ్ళిన భారతీయ పార్లమెంటరీ ప్రతినిధివర్గం నెవస్కీ ఇంజనీరింగు యంత్రాగారాన్ని సందర్శించింది. అక్కడ పార్లమెంటరీ ప్రతినిధివర్గ నాయకుడు మాట్లాడుతూ ఇలా అన్నారు: "భిలాయ్ ఉక్కుయంత్రాగారాన్ని మీరు తయారుచేసి యిచ్చిన యంత్రాలు బాగా పనిచేస్తున్నాయి. అందుకు మేము మమ్మల్ని అభినందిస్తున్నాము."

యంత్రాగారం డైరెక్టరు విక్టర్ ఆంద్రియేవ్ తమ యంత్రాగారంలో తయారవుతున్న యంత్రాల్లో 20శాతం బయటి దేశాలకు యెగుమతి చేయబడుతున్నాయని చెప్పారు.

ప్రతినిధివర్గం సభ్యుల్లో ఒకరైన అర్థశాస్త్రవేత్త కారదాముఖ్ సోవియట్ పరిశ్రమల్లో అనుసరించబడే సమూహగ్రుల సమాదాన పద్ధతులను గురించి తెలుసుకున్నారు.

అటు తర్వాతి ప్రతినిధివర్గం 1917 అక్టోబరు మహా విప్లవానికి కార్యస్థానంగా ఉండిన స్మోల్నీ, విప్లవాన్ని ప్రకటిస్తూ పిరంగులను పేల్చిన అరోరా యుద్ధనౌకలను సందర్శించారు.

రచన:

వి. త్రపెజ్నికోవ్

సినిమా

(రేవు పేజీ తరువాయి)

గారి అధ్యక్షతన జరిగింది.

కార్యదర్శి శ్రీ క్యామ్ సుందర్ సభకు ప్రారంభోపన్యాసం కనీస వేతనాలను అమలు జరిపేటట్లూ పనివారంతా ఐకమత్యం, క్రమశిక్షణ, మెలకువ, అణకువలతో ప్రవర్తించాలని హెచ్చరించారు.

ఈ సభాధ్యక్షులు శ్రీ జి. ఎస్. చాలాజీదాస్‌గారు ప్రసంగిస్తూ, కనీస వేతనాలు అమలు జరగకుండుటకు కొందరు థియేటరు యజమానులు ప్రయత్నించబోయే యుక్తులన్నీ తెలిపారు. కొందరు యజమానులు పనివారిని మభ్యపెట్టి ప్రమాదముందని హెచ్చరించారు. కనీస వేతనాలు అమలు జరుపనున్నందున యజమానులు సినిమాలేట్లను హెచ్చించదల్చుకున్నట్లు, తనకు తెలుస్తోందనీ, సినిమాల రాబడి ప్రధానంగా క్రింది తరగతుల ప్రేక్షకుల నుండి వసూలవుతున్నదన్న నగ్నసత్యం అందరికీ తెలిసిందనన్నారు. తిన్నా, తినకపోయినా వినోదం కోసం ప్రాకులాడి సామాన్యులు చిత్రాల్ని చూస్తున్నారనీ, స్థానికంగా ఇప్పటికే టిక్కెట్ల ధరలు అధికంగా వున్నాయనీ, అందువల్ల యిది సబబు కాదనీ వివరించారు.

ఒకవేళ ఇంకా హెచ్చించితే 2, 3 పర్యాయములు చూచే క్రింది తరగతి ప్రేక్షకులు తగ్గి, సినిమాలకు వచ్చే ఆదాయం తగ్గిప్రమాదం వుందన్నారు. కనుక యజమానులు యితర అనవసర ఖర్చులు లగ్గించి పొదుపు చేస్తూ, తమ క్రింద పనిచేసేవారికి కనీసం జీతం పూటయినా కడుపునిండేందుకు సహకరించవలసి వుందని విజ్ఞప్తి చేశారు.

మరికొందరు మాట్లాడిన తర్వాత ప్రభుత్వమువారు సినిమా పిబ్బందికి నిర్ణయించిన కనీస వేతనాల అమలు విషయంలో కూడా తగుశ్రద్ధ వహించి సిబ్బందికి న్యాయంచేకూర్చాలనీ, కనీస వేతన నిర్ణయంలో కొన్ని తరగతుల ఉద్యోగులు విడిచిపెట్టబడ్డారనీ, వారిని కూడా యిందులో చేర్చవలసిందనీ, ఇదే సందర్భంలో ఇంక్రిమెంట్లు ఇచ్చే సమస్యను కూడా పరిశీలించి అమలు జరపవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

కనీసవేతనాలు అన్నిపక్షాల ఏకగ్రీవ నిర్ణయం అయినందున ఎట్టి ఆటంకాలు లేకుండా, ప్రభుత్వసిబ్బంది శ్రేయం కలుగుటకే అమలు జరిపి సుహృద్భావ వాతావరణం పెంపొందించ వలసిందిగా యజమానులకు విజ్ఞప్తి చేశారు.

పాలకొల్లులో శ్రీ నాగేశ్వరరావుకు సన్మానం

ప్రఖ్యాత సినిమానటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు గారికి అక్టోబరు 7 వ తేదీ రాత్రి పాలకొల్లు హైస్కూలు ఆవరణలో మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారి అధ్యక్షతను సన్మానం జరిగింది. శ్రీ నాగేశ్వరరావుగారికి 100 చిత్రాలు పూర్తి అయిన సందర్భములో పాలకొల్లు పురపాలకసంఘం వారు ఈ సన్మానం ఏర్పాటు చేశారు.

పాలకొల్లుకు వచ్చిన శ్రీ నాగేశ్వరరావు దంపతులకు హైస్కూల్ శ్రీ చోడిశెట్టి నూర్యారావు ప్రభృతులు పెద్ద మందిస్వాగత మిచ్చారు. ప్రత్యేక అహ్వానంపై విశిష్టనటులు శ్రీ అల్లు రామలింగయ్యగారుకూడా మద్రాస్ నుండి వచ్చారు. రోజంతా ఆయన పూటికి సన్నన్నిని కార్యక్రమాల్లో పాల్గొన్నారు. టీ పార్టీలు, డిన్నర్ పార్టీలు జరిగాయి. మున్సిపల్ ఆఫీసులో జరిగిన పౌర సన్మానం, మైత్రీ బృందంవారి వాక్శిల్పిత ప్రాంతోత్సవాల అనంతరం, అందంగా అలంకరించిన పూలరథంపై శ్రీ నాగేశ్వరరావును ఊరేగించారు.

ఈ సభకు మంత్రి శ్రీ యం. ఆర్. అప్పారావుగారు అధ్యక్షత వహించారు.

శ్రీ సీరాప్పామిరాజా వందన సమర్పణ చేశారు.

శాంతిసంగీతం

చుండూరు అబ్రహాం

యుద్ధోన్మాదం హద్దుమీరింది
పెద్దల బుద్ధి మొద్దుబారింది
కెన్నెడీ, మిలన్, ఫ్రాంకో, అడెనోవరే
దుష్ట చతుష్టయ స్త్రగ్రహం కూటమి
యోజనాలు నెడిపించు ఘన 'యుద్ధపటులు'
అదాము గొంచిపుడు 'అదిఘట సర్వాలు'
క్రీస్తును ముసుగులో 'అపవాది అనుచరులు'
పిచ్చి సామ్రాజ్యదాహం, అహం
కదుతో రెచ్చిన మస్తుల వ్యాఘ్రం
కనుగుడ్కిక్కడే కురుక్షేత్రానికి మూలం
కెన్నెడీ కిక్కడే చిచ్చు, తెచ్చు అణుఅలం
మిట్టర్, మిట్టర్, గోరింగు, గోబెన్సు,
టోబో, ముస్సోలిని దుష్టిష్కంలో
ఉద్భవించిన వైరి విధ్వంసకాండ
కణజాలమంతా అణుశక్తి కాహుతి
పుణ్యపుడమికే, దుర్గతి, దుర్మృతి
నరజాతి సహించ దినేరం, ఘోరం
పసిపాప శాపం, కన్నతల్లి తాపం
ప్రేమికుల శాంతి కాంక్షికుల కోపం
అసువుల కొసరు ముసలమ్మ పురుగు
విష్టుచక్రంబై దుష్టశిక్షణ కోరు.
లక్షలాది నరుల అక్షయ తూణీరం
అక్షోణి కొరప సంహారం వేదం
అక్షయ సామ్యవాద భేద్య శిబిరం
రక్షపుడమికి ప్రాణభిక్ష నిడుదుర్గం
'బెబులోన్ నాశనం, 'సీయోను' విజయం
సైబిల్ ప్రవచనం నెగవేర్పు నిజం
బుద్ధాత్మ అహింస సిద్ధసంకల్పం
క్రీస్తును సిల్వపై కార్పిన రుధిరం
వేదప్రబోధం, అల్లా ఆదేశం
యుద్ధం యిలకొద్దు, అదిపెద్దఘాతం
ముద్దులొలుకు శాంతి మానవుని మిత్రం
శాంతి సాధిస్తుంది అమరజయ పత్రం.
గుంటునక్కా యింక వంటింట జొరలేదు
జలగ నెత్తుటిలోన జలకమాడగలేదు
ముళ్ళపొద నేలపై మళ్ళీ మొలకెత్తదు
పడగవిప్పి పాము పడిసి కాటెయదు
పచ్చని లోగిళ్ళు, పగడాల పందిళ్ళు
ముత్తయిదు ముగ్గులు, ముత్యాల ముంగిళ్లు
ఏయింట జూచినా, జంటలే కన్పించు
సోదరప్రేమ ఆదరణ పుదయించు
ఆకాశ ద్వారాలు 'మన్నా' కురిపించు
పాతాళగంగా పైకుబికివచ్చు
దూరగ్రహాలతో రాయబారాలాడు
మానవుడే దేవుడై ప్రణయగీతం పాడు
కల్యాణగీతం, శాంతి సంగీతం.

తలలమీద చెట్లు ఎందుకు మొలుస్తాయి?

మంచి ఫొటోలు "స్నాప్‌షాట్లు" తియ్యడం సులభం అవునా - కాదా? స్థూలంగా నిజమే. ఈనాటి కెమేరాలు చాలా బాగా పనిచేస్తవి. ఫిలిమ్ చాలా మేలిరకం సప్లయి అవుతున్నది. మనం చేయవలసిన పని షట్టర్‌ను తియ్యడం మాత్రమే. కొన్ని నిబంధనలు లేకపోలేదనుకోండి. అవేమిటో పరిశీలించుదాము.

మంచి ఫిలిమును ఎంచుకోవడం మొదటి జాగ్రత్త. మామూలు ఫిలిమును మన్నారాను. పత్రికలకోసం ఫొటోలు తీసేవారిపద్ధతి ఇదే-ఇతరులు కూడా అనుసరించదగిన మంచి పద్ధతి. ఒకేకరం ఫిలిమును ఎప్పుడూ ఉపయోగించుతారు కనుకనే కలుకును ఎట్లా ఉంటే ఎటువంటి ఫొటో వస్తుందో ఖచ్చితంగా తెలుస్తుంది వారికి. ఉపయోగించే ఫిలిమ్ మంచిదెయితే బాగా తెలిస్తే "ఎక్స్‌పోజర్ మీటర్" అవసరం ఉండదు-ఎప్పుడూ ఒకేరకం ఫిలిమును ఉపయోగించడం ముఖ్యం సుమా!

ఇల్‌ఫోర్డ్ హెచ్.పి.కి వంటి ఫిలిమ్‌లలో పొరపాటును సరిచేసేవీలు చాలా ఉంటుంది. కనుక కెమేరాను మరీ అధ్యాస్నంగా అమర్చితే తప్ప సన్నివేశధారణంగా మంచి ఫొటోలే వస్తయి.

ఎండలో కెమేరాలోకి ఫిలిమును ఎక్కించడం ప్రమాదకరము. నీడలోకి వెళ్ళి కెమేరాను నింపాలి.

ఎండలోఅయితే ఫిలిమ్ లోల్ తెడిపోవచ్చు. ఫొటో తీయకపోవడం చోట నీడ లేదనుకోండి. మీ నీడనే ఉపయోగించుకోవాలి.

ఫొటో తియ్యడానికి చాలాసేపు ముందర గానే కెమేరాను అమర్చకండి-లోపలి భాగమంతా శుభ్రంగా ఉన్నదీ లేనిదీ, లెన్స్ సరిగా ఉన్నదీ లేనిదీ చూసుకుని ఫొటో తియ్యాలి.

ఫిలిమ్‌లేని కెమేరా కెమెరాభాగం తెరచి లోపల ఊదాలి. అటుతరువాత లెన్సును శుభ్రం చెయ్యాలి. జేబ్తో కాదు. చాలా జాగ్రత్తగా అమ్మే ప్రత్యేక టిష్యూలతో శుభ్రం చెయ్యాలి.

కెమ్నులు చాలా సున్నితమైనవి. జాగ్రత్తగా పనిచెయ్యాలి వాటితో. వాటిని గురించి ఎంత జాగ్రత్త పడితే అంత మంచిది.

ఫొటోతీసేప్పుడు కెమేరాను రెండు చేతులతో గట్టిగా పట్టుకుని, షట్టర్‌ను నెమ్మదిగా తియ్యాలి. మధ్యలో షట్టర్ రిలీజ్‌ను వత్తి వేలు తీసెయ్యరాదు. అట్లా చేస్తే కొన్ని షట్టర్ రిలీజ్‌లు చెడిపోతయి.

దృశ్య కటకం లోనుంచి ఫొటో తియ్యుటకనిన ప్రదేశ పరిసరములను జాగ్రత్తగా పరిశీలించడం అవసరము. కెమేరాను ఓ అడుగు అవతలికో, ఇవతలికో మార్చితే ఫొటోలో చాలా మార్పువచ్చే అవకాశం ఉంటుంది.

బాక్‌గ్రౌండ్ జాగ్రత్తగామారాలి. పెద్ద పెద్ద చెట్లవంటివిఉంటే ఫొటోలో మనుషుల తలలమీద చెట్లు మొలుస్తయ్!! కనుక చెట్లవంటివాటిని తప్పించాలి.

ఒక ఫొటో తియ్యడం పూర్తికాగానే ఫిల్మును చుట్టే అలవాటు అవసరం. లేకపోతే, ఒకే ఫిల్మును రెండు సార్లు ఉపయోగించే ప్రమాదం ఉంటుంది కొన్ని కెమేరాలలో.

ఇవన్నీ చాలా చిన్న సూత్రాలు - అందరికీ తెలిసినవే కానీ, ఈ సూత్రాలకే నిర్లక్ష్యం జరిగి ఎన్ని ఫొటోలు తీస్తున్నారో లెక్కవేస్తే ఆశ్చర్యం కలుగుతుంది!

ప్రాగ్ విశ్వ విద్యాలయం

అయిదారేళ్ళ క్రితం ఘనా, కెన్యాలు, ఇరాక్, సిలోన్, తదితర దేశాల విద్యార్థులకు చెకోస్లోవాకియా దేశం గురించి బహుశా అంత తెలియక పోవచ్చును. కాని యిప్పుడో?

ప్రాగ్‌లోని చెక్ సాంకేతిక విశ్వవిద్యాలయ ఉపన్యాస మందిరాలలోకి వెళ్ళి ఎవరికైనా తాత్కాలికంగా ఒక అంతర్జాతీయ సమావేశంలోనో, ఒక వైజ్ఞానిక గోష్ఠిలోనో వున్నట్లనిపిస్తుంది. అక్కడ తెలుపు నలుపు ముఖాలు, ప్రాచ్య దేశీయులు కనిపిస్తాయి.

అయితే యీ విశ్వవిద్యాలయం గురించి తెలిసినవారికదేమీ వింతగా వుండదు. చెకోస్లోవాకియా సోషలిస్టు రిపబ్లిక్ చాలా చిన్నదే అయినప్పటికీ (1,27,859 చదరపు కిలోమీటర్ల వైశాల్యమూ, 137,52,000 జనాభా కలిగివుంది) అనేక సంవత్సరాలుగా అభివృద్ధిపొందిన విద్యావిధానం ఉండడమే గాకుండా చెకోస్లోవాక్ కళాశాలల్లోనూ, విశ్వవిద్యాలయాల్లోనూ విదేశీ విద్యార్థులు చదువుకోవడం సాంప్రదాయమైందికూడాను.

కొన్ని యథార్థాలనుపరిశీలిద్దాము: మధ్య యూరప్ అంతటిలోకీ మొట్టమొదటి విశ్వవిద్యాలయం 1348 లో ప్రాగ్‌లో నెలకొల్పబడింది. ఈనాడు చెకోస్లోవాకియాలో 51 విశ్వవిద్యాలయాలు, కాలేజీలు వున్నాయి. వాటిలో 109 విద్యాపీఠాలున్నాయి. ఈ విద్యాలయాలన్నీ దేశంలోని వివిధ నగరాలలో వున్నాయి. వీటిలో దాదాపు 70 దేశాలనుండి వచ్చిన 2000 మంది విద్యార్థులు చెకో, స్లోవాక్ విద్యార్థులతోబాటు చదువుకుంటున్నారు. 1961 ఆఖరున ప్రత్యేకంగా ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా విద్యార్థులలోనమై "నవంబరు 17 విశ్వవిద్యాలయం" అన్నది ప్రాగ్‌లో స్థాపించబడింది. అభివృద్ధి పొందుతున్నయీ దేశాల అవసరాలను దృష్టిలో పెట్టుకుని యిందులో విద్యాక్రమం రూపొందించబడింది.

చెకోస్లోవాకియా విదేశ విద్యార్థులకు అన్నివిధాలా సాయం చేస్తుంది. విదేశ విద్యార్థులకు స్టైపెండ్ లుంటాయి; ఆవసతి విద్యార్థి హాస్టల్సులో వారు వగ్గా వసతి, భోజనం లభిస్తాయి. ప్రతీటా పుస్తకాలకు, బట్టలకు ప్రత్యేకంగా అలౌయెన్సు యివ్వబడుతుంది. వారు కష్టే ఉత్సాలు తగ్గించబడతాయి; వారికి వైద్యసహాయం ఉచితం; వారు చెకోస్లోవాకియాలోని అందమైన ప్రదేశాలలో కనీస ఖర్చులతో తమ సేవవిలేవారితాలాలు సెలవులు గడపవచ్చును.

మిత్రులమధ్య

విదేశవిద్యార్థులు చెకోస్లోవాకియాకు రాగానే విశ్వవిద్యాలయాల్లో ప్రవేశించరు. వారు ముందు యీ దేశభాషను నేర్చుకోవాలి. దేశంలోని మనోహరమైన ప్రాంతాలలో, ముఖ్యంగా ఆరోగ్యస్థావరాలలో వుంటారు. తమకు బాగా నచ్చిన ఇంగ్లీషు లేక ఫ్రెంచి, రష్యన్, స్పానిష్, పోర్చుగీస్ ఏదైనా ఒక భాష ద్వారా చెక్ స్లోవాక్ భాషలు నేర్చుకుంటారు.

భారత-రుమేనియా సంబంధాలు

(రేవు పేజీ తరువాయి)

యంత్రాగారం, దానికి సంబంధించిన 'ఆటోమాటిక్' యంత్రాన్ని చూడడానికి అవకాశం కలిగినందుకు ఆయన చెంలో సంబరపడ్డారు. ఎంతో శిక్షణ పొందిన యువ యింజనీర్లను చేలకొలికి ఆయన చూచి ముగ్ధులయ్యారు.

గౌహతి రిఫైనరీ నిర్మాణ విషయంలో భారత-రుమేనియా జేశాల మధ్యగల సహకారాన్ని గురించి ఆయన ఎంతో గర్వంతో యిలా అన్నారు. "రుమేనియా ప్రభుత్వం భారతజేశానికి పంపించిన ఇంజనీర్లు, తత్సంబంధమైన నిపుణులు నిర్విరామ కృషి మూలంగా భారతదేశంలో ప్రభుత్వ యాజమాన్యాన కొట్టమొదటిరిఫైనరీగౌహతిలో నిర్మింపబడింది. అది చాల అత్యుత్తమయిన కర్మాగారమని చెప్పటానికి సందేహంలేదు. నిజంగా ఇదొక గర్వకారణమయిన విషయం." రుమేనియా దేశంనుండి వచ్చిన యంత్రసామాగ్రి యావత్తూ చాల మంచిదనీ, ఆ యంత్రాలు చెడిపోకుండా, ఎలాంటి అంతరాయం లేకుండా చక్కగా పని చేస్తున్నాయనీ ఆయన తెలిపారు కూడా. భారతదేశం నుండి రుమేనియా దేశానికి పంపించబడ్డ ఇంజనీర్లందరూ 'సాంకేతిక శిక్ష